


# మనం వరంగల్

ఉమ్మడి జిల్లా అనుబంధం

శనివారం, నవంబర్ 11, 2023 పేజీలు :


## బిఆర్ఎస్ పాలనలో

# అభివృద్ధి శూన్యం

**-కాంగ్రెస్ వస్తేనే ప్రజా సంక్షేమం**

**-కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర**



**ధర్మసాగర్, నవంబర్ 10, మనం న్యూస్ :** గత పది సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వ పరిపాలనలో రాష్ట్ర అభివృద్ధి శూన్యమని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమ పాలన జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిర అన్నారు. శుక్రవారం ధర్మసాగర్ మండలంలోని దేవునూర్, సోమదేవరపల్లి, ముప్పారం, నారాయణగిరి గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపురం ఇందిర మాట్లాడుతూ అధికారం కోసం ఎన్నో హామీలు ఇచ్చిన బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రాగానే ఇచ్చిన విస్మరించిందని ఆమె విమర్శించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రిలు గా పనిచేసిన కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజయ్యలు గ్రామాల అభివృద్ధి కోసం పనిచేయలేదని, ఆధిపత్యం కోసమే పనిచేశారని ఇందిర అన్నారు. 30 సంవత్సరాలుగా వివిధ పదవులు నిర్వహించిన కడియం శ్రీహరి అప్పుడు చేయనీ అభివృద్ధి, ఇప్పుడు చేస్తానంటే నమ్మవద్దని ఆమె ప్రజలను కోరారు. కడియం శ్రీహరి ఒక నియంతని, అడుగడుగున బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ,ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్య పదవి గుంజుకున్నాడని ఆమె విమర్శించారు. గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కట్టించిన ఇందిరమ్మ ఇండ్లు కనబడుతున్నాయి తప్ప, బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఒక్కటి కనబడటం లేదన్నారు. కనీసం రోడ్ల సదుపాయాలు లేవు కాని, గల్లీ గల్లికి బెల్ట్ షాపు ఉందని ఆమె విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే అన్ని వర్గాల సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధినేత్రి -మిగతా 2లో

## తక్కెళ్ళపాడులో

# బిఆర్ఎస్‌కి బిగ్ షాక్

**-బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ లో చేరిన సర్పంచ్, గ్రామ నాయకులు**

**-కండువా కప్పి ఆహ్వానించిన రేవూరి ప్రకాశ్ రెడ్డి**

**-గాలి దిగిపోతున్న కారు టైర్లు**

**- ఉత్సాహంలో కాంగ్రెస్ శ్రేణులు**

**రాబోయేది కాంగ్రెస్ రాజ్యం**

**- జరుగుతుంది అన్ని వర్గాలకు సమన్యాయం**

**రేవూరి ప్రకాశ్ రెడ్డి**



**దామెర, నవంబర్ 10, మనం న్యూస్ :** పరకాల నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీకి ఒక్కొక్కటిగా షాక్ లు తగులుతూనే ఉన్నాయి. రేవూరి ప్రకాశ్ రెడ్డి రాకతో కాంగ్రెస్ పార్టీలో వలసల జోరు మొదలైంది. రేవూరి దెబ్బకు బిఆర్ఎస్ ఉక్కిరి బిక్కిరి అవుతోంది. తాజాగా దామెర మండలం తక్కెళ్ళపాడు బిఆర్ఎస్ సర్పంచ్ బింగి రాజేందర్, మాజీ గ్రామ కమిటీ అధ్యక్షులు పైండ్ల బిక్షపతి, సీనియర్ నాయకులు బొడ్డు రాజయ్య, ప్రధానకార్యదర్శి గోకు రవి, సీనియర్ నాయకులు గాడి మహేందర్, మాజీ వార్డ్ సభ్యులు దాడి కుమారస్వామి, దాడి నరేష్, సీనియర్ నాయకులు బొడ్డు కుమారస్వామి, సారా అలీ బాబు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి రేవూరి ప్రకాశ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి సాదరంగా ఆహ్వానించి ఆలింగనం చేసుకున్నారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ వస్తే నీళ్లు, నిధులు, నియామకాలు అని చెప్పి తెలంగాణ ప్రజలకు మోసం చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత వారి కుటుంబమే అన్ని రకాలుగా లబ్ధి పొందిందని మండిపడ్డారు. తెలంగాణ నిరుద్యోగ యువతకు ఏ ఒక్కరికి ఉద్యోగం రాలేదన్నారు. రాష్ట్ర ప్రజానీకమంతా మరోసారి మాయమాటలు నమ్మి మోసపోయే పరిస్థితి లేదన్నారు. మార్పు మొదలైందని, -మిగతా 2లో

## మాట తప్పేది లేదు...మడమ తిప్పేది లేదు..

# అభివృద్ధిలో రాజీపడను

**- అరూరి రమేష్**



**వర్ధన్నపేట, నవంబర్ 10, మనం న్యూస్ :** వర్ధన్నపేట మండలం చెన్నారం, కషాగూడెం, కడారిగూడెం, రామోజి కుమ్మరి గూడెం, రాందాన్ తండా, చంద్రు తండా, నల్లబెల్లి, ఉప్పరపల్లి గ్రామలలో ఎన్నికల ప్రచారంలో బిఅర్ఎస్ పార్టీ వర్ధన్నపేట ఎమ్మెల్యే అభ్యర్థి అరూరి రమేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో మహిళలు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున డబ్బులతో కోలాటాలతో పూలమాలలతో ఆరూరి రమేష్ కి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గ అభివృద్ధి విషయంలో తాను వెనుకడుగు వేసేది లేదని అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలవమందు వర్ధన్నపేట ఎలా ఉందో ఎమ్మెల్యేగా గెలిచినాక ఎలా ఉందో ప్రజల గమనించాలని కోరారు ఒకనాడు నియోజకవర్గంలో గుంతలు రోడ్లు నేర్రలు బారిన భూములు సాగు తాగునీరు లేక ప్రజలు మైళ్ళకొద్దీ మంచినీటి కోసం బిందెను తలపై పెట్టుకుని వెళ్లిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి కానీ ఎమ్మెల్యేగా గెలిచినాక 2014 నుండి ఇప్పటివరకు 10 -మిగతా 2లో

# కాంగ్రెసోల్ల మాటలు నమ్మి మోసపోకండి

**-తెలంగాణకు తీవ్ర ద్రోహం చేస్తున్న కాంగ్రెస్, బిజెపిలను రాష్ట్రం నుండి తరిమికొట్టాలి**

**చల్లా ధర్మారెడ్డి..**



**వరంగల్ (సంగెం), నవంబర్ 10, మనం న్యూస్ :** కాంగ్రెస్, బిజెపి పార్టీల వాళ్ల మాటలు నమ్మి ప్రజలు మోసపోవద్దని, రానున్న ఎన్నికల్లో తనను ఆశీర్వదిస్తే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేసి, యువత భవుష్యత్తుకు బాసటగా చూపుతానని పరకాల బీఆర్ఎస్ అభ్యర్థి చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం వరంగల్ జిల్లా పరకాల నియోజకవర్గం సంగెం మండలంలోని నల్లబెల్లి, బాలునాయక్ తండ, కొత్తపల్లి గ్రామాల్లో ఎన్నికల ప్రచారంలో చల్లా ధర్మారెడ్డికి జనం పువ్వులు, హారతులతో ఘన స్వాగతం పలుకుతూ ప్రచారం జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ గత పాలకులు తెలంగాణ రాష్ట్రాన్ని అధోగతి పాలు చేశారని, కేసీఆర్ పాలనలో అభివృద్ధి, సంక్షేమం దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. అట్టడుగు, పేద, బడుగు, బలహీన వర్గాల ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా సంక్షేమ పథకాలు ప్రభుత్వం అందించడం జరిగిందని, మరోమారు బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఆశీర్వదిస్తే నియోజకవర్గ ప్రజలకు మరింత అభివృద్ధి చేసి యువత భవిష్యత్ కు బాటలు వేస్తానని అన్నారు. అరవై ఎండ్లు అధికారంలో ఉండి ప్రజలను విస్మరించిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికలు రాగానే ఆరు -మిగతా 2లో

### దందాలు, దౌర్జన్యాలకు

# కేరాఫ్ బిఆర్ఎస్ నాయకులు

**-రేవూరికి లభిస్తున్న మద్దతుకు ప్రత్యర్థుల గుండెల్లో మొదలైన దడ.**

**-రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రవాహంలా తరలివచ్చిన జనం**

**-కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్న కాంగ్రెస్ నేత**

**-కాంగ్రెస్ రాజ్యం వస్తుంది-పేదల కష్టాలు తొలగిస్తుంది రేవూరి ప్రకాశ్ రెడ్డి.**

**-రేవూరి ని గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉంది : ఇనుగాల వెంకటరామిరెడ్డి**

**-సర్వాపురం, నర్సక్క పల్లి, రాయపర్తి లలో కొనసాగునున్న ఎన్నికల ప్రచార యాత్ర**




నడికూడ, నవంబర్ 10, మనం న్యూస్ : కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచార యాత్ర అప్రతిహతంగా కొనసాగుతోంది. జనమంతా ఏకమై రేవూరే కావాలి, రావాలి అంటున్నారు. ప్రచారంలో భాగంగా నడికూడ మండలం రామకృష్ణాపురం, కంఠాత్మకూరు, ధర్మారం, కౌకొండలో పర్యటించిన రేవూరి మాట్లాడుతూ దొందాలు దౌర్జన్యాలకు కేరాఫ్ అడ్రస్ గా బిఆర్ఎస్ నేతలు ఉన్నారని విమర్శించారు. అభివృద్ధిని పట్టించుకోకుండా, ప్రజలను మభ్యపెడుతూ పబ్బం గడుపుతున్నారని ఆరోపించారు. చల్లా ధర్మారెడ్డికి ఆస్తులు కూడబెట్టుకోవడం మీద ఉన్న శ్రద్ధ అభివృద్ధి మీద లేదని అన్నారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని ఈసారి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ రాజ్యంతోనే పేదల సంక్షేమం సాధ్యమవుతుందని, హస్తానికి ఓటు వేస్తేనే భవిష్యత్తుకు భరోసా ఉంటుందని చెప్పారు. ప్రచారంలో పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ ఇనుగాల వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ రేవూరి వంటి మంచి నేతను ఎన్నుకోవాల్సిన చారిత్రక అవసరం ఏర్పడిందన్నారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి భారీ విజయాన్ని సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ప్రచారంలో టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మాటి సాంబయ్య, కాంగ్రెస్ నేత గన్నోజు శ్రీనివాస చారి, మండల, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

### కాంగ్రెసోల్ల మాటలు

# నమ్మి మోసపోకండి

**మొదటి పేజీ తరువాయి...** గ్యారెంటీ లు అంటూ మోసపూరితమైన వాగ్దానాలు చేస్తున్నారని, వాటిని ప్రజలు విశ్వసించరని ఆయన అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన కాంగ్రెస్, బిజెపి పార్టీలను తెలంగాణ నుండి తరిమికొట్టాలని అన్నారు. మీ ఇంటి ముందు చేసిన అభివృద్ధి కనిపిస్తున్నది, కంటి ముందు నేనున్నా.. నన్ను ఆశీర్వదించి నవంబర్ 30న కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరుకుంటున్నానన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు హదస్సా ప్రేయర్ ఫెలోషిప్ 10వ వార్షికోత్సవ స్త్రీల సదస్సు




**కెపిహెచ్‌బి కాలనీ, నవంబర్ 10, మనం న్యూస్ :** హదస్సా ప్రేయరల ఫెలోషిప్ 10వ వార్షికోత్సవ స్త్రీల సదస్సు నేడు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఎంబి బేతేలు చర్చి, గొల్కొండ క్రాస్ రోడ్, ముషీరాబాద్, హైదరాబాద్ లో స్త్రీ విజయ రహస్యం అనే అంశంపై సదస్సు జరుగునని, ఈ కార్యక్రమానికి బెరాకా మినిస్ట్రీస్ సిస్టర్ షారోన్ షకినా గ్లోరి ముఖ్య ప్రసంగికురాలిగా రానున్నారని నిర్వాహకులు శాంత కుమారి, వినోలియా తెలిపారు. అలాగే బైబిల్ గేమ్స్, కాంపిటిషన్స్, క్విజ్ ప్రోగ్రాం లు జరుగునని రిజిస్ట్రేషన్ ఉచితమన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం

**మొదటి పేజీ తరువాయి....** సోనియా గాంధీ ప్రకటించిన 6 గ్యారెంటీ సంక్షేమ పథకాలైన

1. మహాలక్ష్మి, మహిళలకు ప్రతి నెల రూ.2,500, రూ 500 కే గ్యాస్ సిలిండర్, ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం.

2. రైతు భరోసా, ప్రతి ఏటా రైతులు, కౌలు రైతులకు రూ.15,000, వ్యవసాయ కూలీలకు రూ.12,000, వరి పంటకు రూ.500 బోనస్, 3 గృహ జ్యోతి ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 4. ఇందిరమ్మ ఇండ్లు ఇల్లు లేని వారికి ఇంటి స్థలం, రూ 5 లక్షలు, ఉద్యమకారులకు 250 చ.గ ఇంటి స్థలం, 5. యువ వికాసం విద్యార్థులకు రూ.5 లక్షల విద్యా భరోసా కార్డు, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషన్ స్కూల్స్, 6. చేయూత రూ.4,000 నెలవారీ పింఛను, రూ. 10 లక్షల రాజీవ్ ఆరోగ్య భీమా ఇలాంటి పథకాలు కాంగ్రెస్ పార్టీ రాగానే అందిస్తుందని తెలిపారు. ఈ నెలలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని ఆమె కోరారు. కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలుధర్మసాగర్, వేలేరు మండలాల్లోని పలు గ్రామాలకు చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీల సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మహిళా సంఘాల చెందిన మహిళలు భారీ సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సింగపూరం ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు లింగాల జగదీశ్ రెడ్డి, ముత్తిరెడ్డి అమరేందర్ రెడ్డి, పిన్నింటి తిరుపతిరెడ్డి,ధర్మసాగర్ మండల పార్టీ అధ్యక్షుడు గుర్రపు రాజేంద్రప్రసాద్ , ప్రధాన కార్యదర్శి మహమ్మద్ పాషా, పిఎసిస్ డైరెక్టర్ బొడ్డు లెనిన్, వేలేరు మండల అధ్యక్షులు కత్తి సంపత్, నాయకులు మల్కి రెడ్డి రాజేశ్వర్ రెడ్డి, జోడు ముంతల సంపత్ యూత్ అధ్యక్షులు సద్దాం హుస్సేన్, జాలిగపు దుర్గయ్య, మండల మహిళా సంఘం అధ్యక్షురాలు యామిని మాజీ ఎంపిటిసి సభ్యులు అంకం రాజకుమారి, జాలిగపు లక్ష్మి, అనుబంధ సంఘాల అధ్యక్షులు, మహిళా, యువజన, గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

### మాట తప్పేది లేదు...మడమ తిప్పేది లేదు..

# అభివృద్ధిలో రాజీపడను

**మొదటి పేజీ తరువాయి...** సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలో 4354 కోట్లతో పలు అభివృద్ధి, సంక్షేమ పనులు పూర్తి చేయడం జరిగిందని గ్రామాల్లో సిసి రోడ్లు పాఠశాల భవనాలు గ్రామపంచాయతీ బిల్డింగులు మహిళా భవనాలు, కుల సంఘాలు భవనాలు,ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలు ఏర్పాటు చేసుకున్నమానీ అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కేటీఆర్ సహకారంతో తాను వర్ధన్నపేట ప్రజల ఆశీర్వాదంతో గెలిచి నియోజకవర్గానికి సేవ చేసే భాగ్యం లభించింది అన్నారు ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి ప్రజలు గెలిపించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎన్నికల మేనిఫెస్టో ఎంతో అద్భుతంగా ఉందని ఆసరా పెన్షన్లు రైతుబంధు కళ్యాణ లక్ష్మి కేసీఆర్ కిట్టు లాంటి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టిన లాగానే మరిన్ని పథకాలు కేసిఆర్ నాయకత్వములో ప్రవేశ పెట్టకునీ తెలంగాణ రాష్ట్రాన్ని నియోజవరర్గాన్ని మరింత అభివృద్ధి చేస్కుకుందామని అన్నారు. ఎన్నికల్లో మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయగానే ఆసరా పింఛన్ల పెంపకం, 400 రూపాయలకే గ్యాస్ సిలిండర్లు ఇస్తామని చెప్పారు. ఎన్నికలవేళ కొత్త మోకాలు నియోజకవర్గంలో తిరుగుతున్నాయని 20 రోజులు మాత్రమే వాళ్ళు నియోజకవర్గంలో ఉంటారని ఎన్నికలు అయిపోయాక కనీసం ఇటు చూసేనాథుడు కూడా ఉండడని, ఈ పది సంవత్సరాల కాలంలో నియోజక అభివృద్ధికై అహర్నిశలు కష్టపడుతున్నానీ కేసిఆర్ ఆశీర్వాదంతో మరొకసారి మీకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించారని నియోజకర్గ ప్రజానీకం పెద్ద ఎత్తున ఆశీర్వదించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్ రావు, జిల్లా రైతు బందు అధ్యక్షురాలు లలితా యాదవ్, జిల్లా ఆత్మ చైర్మన్ గోపాల్ రావు, ఎంపిపి అప్పారావు, జెడ్పీటీసీ బిక్షపతి, పాక్స్ చైర్మన్ రాజేశ్ కన్నా, మార్కెట్ చైర్మన్ స్వామీ రాయుడు, మండల పార్టీ అధ్యక్షుడు కుమారస్వామి, సర్పంచులు, ఎంపిటిసి లు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### తక్కెళ్ళపాడులో

# బిఆర్ఎస్‌కి బిగ్ షాక్

**మొదటి పేజీ తరువాయి...** రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని విశ్వాసం వ్యక్తం చేసారు. కేసీఆర్ పాలనపై విరక్తి చెంది అధికార బిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరుతున్నట్లు తెలిపారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ కార్డులతో కాంగ్రెస్ ప్రభుత్వం తప్పకుండా అధికారంలోకి వస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందన్నారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి చేసిన అభివృద్ధి శూన్యమని, కమిషన్లు దండుకోవడం తప్ప మరొకటి చేయలేదని విమర్శించారు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న సీఎం కేసీఆర్ వైఖరితో బిఆర్ఎస్ పార్టీకి పతనం తప్పదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం, సమాన అభివృద్ధి జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ నాయకులు, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా కృషిచేయాలి

**-చల్లా ధర్మారెడ్డి..**



**వరంగల్ (సంగెం), నవంబర్ 10, మనం న్యూస్ :** బిఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పరకాల బిఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం సంగెం మండలం కాపులకనపర్తి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ యూత్ నాయకులు ఆ పార్టీకి రాజీనామా చేస్తూ బిఆర్ఎస్ మండల అధ్యక్షులు పసునూరి సారంగపాణి, గ్రామ అధ్యక్షులు సదిరం రవికుమార్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరారు. వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమవుతుందని, ప్రజా సంక్షేమానికి, అభివృద్ధికి, బిఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. పార్టీలో చేరిన వారిలో.. సదిరం ప్రవీణ్, చాతాల సతీష్, సదిరం సుభాష్ చంద్ర బోస్, శివ, నర్మేట కుమారస్వామి, ఎతోరీ రంజిత్, గుగులోత్ ఈశ్వర్, ఎర్ర చంద్ర, బర్ల రాజుకిమార్ లతో పాటు తదితరులు చేరారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో భారీగా చేరిన పైడిపల్లి స్టాలిన్ నగర్ గుడిసె వాసులు

**-సిపిఎం పార్టీ నుండి బిఅర్ఎస్ పార్టీ వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి**

**-అరూరి రమేష్ అధ్వర్యంలో చేరికలు..**

**-కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అరూరి రమేష్**



**వరంగల్ టౌన్, నవంబర్ 10, మనం న్యూస్ :** గ్రేటర్ వరంగల్ 3 వ డివిజన్ పైడిపల్లి స్టాలిన్ నగర్ కి చెందిన గుడిసె వాసులు సీపీఎం పార్టీ నుండి 200 మందికి పైగా బిఆర్ఎస్ పార్టీలోకి వర్ధన్నపేట నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్ సమక్షంలో బిఅర్ఎస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ సందర్భంగా అరూరి రమేష్ మాట్లాడుతూ కేసీఆర్ 2023 మానిఫెస్టో కి ఆకర్షితులై పార్టీలో చేరుతున్నారని అభివృద్ధి చేస్తున్న బిఅర్ఎస్ పార్టీ ని ప్రజలు ఆదరిస్తారని పార్టీలో చేరిన ప్రతి ఒక్కరినీ కాపాడుకుంటందని అన్నారు. పార్టీలో చేరిన వారిలో అక్కనపల్లి యాదగిరి, జన్ను చిట్టి, ప్రవీణ్, ప్రసంగి, రాజలింగం, వినయ్, సమ్మయ్య , నాగరాజు, కనకలక్ష్మి, ప్రేమలత, ఈశ్వర్, లక్ష్మీ, ప్రవంతి, సీత, శ్రీశైలం, నీలమ్మ, కల్పన, సరిత రావు, వీరితో పాటు పలువురు పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ జన్ను షిబా రాణి అనిల్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# బంగారు తెలంగాణ కాదు అప్పుల తెలంగాణ చేశారు





**-కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గంగం నరసింహారెడ్డి**

**నర్మెట్ట, నవంబర్ 10, మనం న్యూస్ :** కాంగ్రెస్ పథకాలని కాపీ కొట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ బంగారు తెలంగాణ బంగారు తెలంగాణ అంటూ రాష్ట్రాన్ని అప్పులపాలు చేశారని నమ్మి మరోసారి ప్రజలు ఓటు వేసి మోసపోవద్దని కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గంగను నరసింహారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని బొమ్మకూర్, కన్నెబోయిన గూడెం పలు తండాలలో శుక్రవారం పార్టీ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడారు. దళిత ముఖ్యమంత్రి దళితులకు మూడెకరాల భూమి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేజీ టు పీజీ ఉచిత విద్య పంట నష్టం రుణమాఫీ నిరుద్యోగ భృతి నేటికి అమలు కాలేదని ఉద్యోగాలు ఉపాధి లు కరువై యువత రోడ్డున పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు బంగారు తెలంగాణ మాట దేవుడెరుగు అప్పుల తెలంగాణ మారి పేపర్లు లీకు ప్రాజెక్టులు వీకు అన్న చందంగా తయారైందని ఆయన ఎద్దేవా చేశారు. జడ్పిటిసి గా ఎమ్మెల్యేగా తన సేవలందించి మండలాన్ని అభివృద్ధి చేసిన స్థానికుడైన కొమ్మూరి ప్రతాపరెడ్డి చేతి గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీ తో గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి సెల్ అధ్యక్షుడు బండి అశోక్, కిషన్, సేల్ అధ్యక్షుడు చెవుల పరుశరాములు, మాజీ సర్పంచులు ధరావత్ లక్ష్మి లక్ష్మీనారాయణ, ప్రజ్ఞాపురం శ్రీధర్, సీనియర్ నాయకులు దేవులపల్లి భాగ్యమ్మ, ఇనుగోల రవీందర్ రెడ్డి, భూసా అంజయ్య, ముద్దం గట్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో బీసీ బిల్లు ప్రవేశపెట్టాలి





**బీసీ కుల సంఘాల డిమాండ్**

**మల్హార్, నవంబర్ 10, మనం న్యూస్ :** మండలంలోని కొయ్యురు ప్రెస్ క్లబ్ లో బీసీ కుల సంఘాల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో ముఖ్య అతిథిగా భూపాల్ పల్లి జాతీయ బీసీ సంఘం జిల్లా ఇంచార్జి విజయగిరి సమ్మయ్య మాట్లాడుతూ బీసీ సీఎం ప్రకటించినందుకు ప్రధాన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ మంథని నియోజ కవర్గంలో జనరల్ సీట్లో మున్నూరు కాపు బీసీ బిడ్డ పుట్ట మధుకర్ కి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలియజేస్తున్నామ న్నారు.

**మా వాటా మాకు కావాలి .....**

తెలంగాణ రాష్ట్రంలో 56 శాతం ఉన్న బీసీ జనాభాకు రాజకీయపరంగా చట్టసభలో బీసీ రిజర్వేషన్లు బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం ఉద్యోగ పరంగా విద్యాపరంగా చాలా వెనుక పడ్డ తెలంగాణ బీసీ ప్రజలు ఆలోచన చేయాలని అన్నారు మేల్కొండి ఓటు మనమే సీటు మనదే రాజ్యాధికారం మనదే రాజకీయ పార్టీలకు అతీతంగా బీసీ బిడ్డలను గెలిపించుకోవాలనీ విజయగిరి సమ్మయ్య అన్నారు. మంథని నియోజవర్గంలో బీసీ ప్రజలు ఆలోచన చేయండి. ఇప్పటివరకు మంథని నియో వర్గంలో 65 సంవత్సరాలు అగ్ర నాయకులు పరిపాలించారు ఒక్కసారే బిసి బిడ్డ గెలిచాడు. మన ప్రాంతం అభివృద్ధి జరగాలంటే మంథని బీసీ ప్రజలు ఆలోచన చేయాలి అని అన్నారు. మున్నూరు కాపు బీసీ పుట్ట మధుకర్ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్నారు మన ఓటు మన సీటు మనకు రాజ్యాధికారం రావాలంటే అమూల్యమైన ఓటేసి అత్యధిక భారీ మెజార్టీతో గెలిపించాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల బీసీ సంఘం నాయకులు అను పెద్ది రాంబాబు, దెంచినాలతి రుపతి, చల్ల తిరుపతి కుమారస్వామి, కోట సురేష్ గౌడ్. కొడారి బాపు సమ్మయ్య, డబ్బేంకి మొండయ్య, ఓజాల చంద్ర చారి, ఓజాల బ్రహ్మచారి, తంగళ్ళపల్లి ప్ ప్రకాచారి రమణ చారి, సంపత్, రాజమౌళి, రాజు, శ్రీనివాస్ చారి, కేశవ్, మధు తదితరులు పాల్గొన్నారు

# శివశక్తుల సమస్యలను అధికారంలోకి వచ్చిన వెంటనే ఖచ్చితంగా పరిష్కరిస్తాం



**ములుగు, నవంబర్ 10, మనం న్యూస్ :** మంగపేట మండల బోర్ నర్సాపూర్ గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సుమారుగా 200 మంది శివ సత్తులతో కలిసి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే సీతక్క మాట్లాడుతూ దైవ సామానులైన శివ సత్తులను గౌరవిస్తూ వారికీ సమూచిత స్థానన్ని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాగానే వారికీ నెలవారీ గౌరవ వేతనాన్ని కల్పిస్తూ వారికీ ఐడెంటీ కార్డు లను ఇచ్చి వారికీ సమూచిత స్థానాన్ని కల్పిస్తాం అని వివరిస్తూ గతం లో అసెంబ్లీ లో కూడా వారి డిమాండ్స్ ని నెరవేర్చాలి అని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసాను అని తెలిపిన ములుగు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సీతక్క అన్నారు. ఈ కార్యక్రమంలో మండలం లోని నియోజకవర్గ నాయకులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, సీతక్క నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# ఐకెపి (సెర్ప్) వివోఏల చేతివాటం

**-సాయిబాబా క్లస్టర్ లో లక్షకు 500 రూపాయలు వసూళ్లు**
**-స్త్రీ నిధి బకాయిల వసూళ్లలో వివోఏ, సిసి నిర్లక్ష్యం**
**-9 సంవత్సరాలుగా తిష్ట వేసిన సిసి**
**-గ్రూపు లీడర్లను ఇబ్బంది పెడుతున్న వివోఏ లు**

**హసన్‌పర్తి, నవంబర్ 10, మనం న్యూస్ :** హసన్‌పర్తి మండలంలోని ఇందిరా క్రాంతి పదం (సెర్ప్) సాయిబాబా క్లస్టర్ లొ పనిచేస్తున్న వివిధ గ్రామాల వివోఏ లు గ్రామ సమైక్యలోని సభ్యులకు శ్రీనిధి లోన్లు, బ్యాంకుల ద్వారా లోన్లు ఇప్పించినందుకు లక్షకు 500 రూపాయలు డిమాండ్ చేస్తూ వసూలు చేస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారని ఆయా గ్రామాలలో జోరుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విషయంలో వివోఏ లకు ఆ క్లస్టర్ సిసి సహకరిస్తున్నట్లు ప్రధానంగా ఆరోపణ వినిపిస్తున్నాయి గతంలో ఈ విషయమై సాయిబాబా క్లస్టర్ సిసి కి ఎన్ని సార్లు చెప్పినా కూడా పట్టించుకోవడంలేదని మహిళలు ప్రధానంగా ఆరోపిస్తున్నారు. సాయిబాబా క్లస్టర్ లో దాదాపు 60 లక్షల రూపాయల వరకు స్త్రీ నిధి బకాయి ఉన్నట్లు వీటిని బకాయి పడ్డ మహిళల దగ్గర వసూలు చేయడంలో వివోఏ లు, సిసి విఫలమైనట్లు తెలుస్తోంది. శ్రీనిధికి సంబంధించిన బకాయిలు ఆయా గ్రామాలలోని బకాయి పడ్డ సభ్యుల ఇళ్ల వద్దకు వెళ్లి వసూలు చేయవలసిన వివోఏ, క్లస్టర్ సిసి ఏ రోజు ఆయా గ్రామాలలో వివో ఏ తో తిరిగి సభ్యుల దగ్గర వసూలు చేసిన దాఖలాలు లేవని మహిళా సంఘాల సభ్యులు చర్చించుకుంటున్నారు. గ్రూపులోని సభ్యులు లోన్ అమౌంట్ చెల్లించకపోతే గ్రూప్ లీడర్ కట్టాలని వివో ఏలు సిసి చెప్తున్నార ని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. క్లస్టర్ సిసి తన పరిధిలోని గ్రామాలకు వెళ్లి ఫీల్డ్ వర్క్ చేయాలి కానీ ఏ ఒక్కరోజు మహిళా సంఘాలను సందర్శించిన దాఖలా లేవని పేర్కొంటున్నారు. ప్రభుత్వ నుండి మహిళా సంఘాల సభ్యులకు వివిధ పథకాలను బ్యాంకు లోనుల ద్వారా తన క్లస్టర్ లోని మహిళా సంఘలకు చేరవేయడంలో విఫలమైనట్లు పలువురు ఆరోపిస్తున్నారు. సిసి తన క్లస్టర్ లొ ఆసక్తి కల సభ్యులకు వివరించడంలో లోనులు ఇప్పించడంలో పూర్తిగా విఫ్లమయ్యారని చెప్తున్నారు. వివోఏ లు మహిళా సంఘాల సభ్యులుకు స్త్రీ నిధి, బ్యాంకు ల ద్వారా లోన్ లు ఇప్పించినందుకు వారి దగ్గర బహిరంగంగా డబ్బులు వసూలు చేస్తున్న సిసి ఏనాడు కట్టడి చేసిన దాఖలా లేవని ఈ విషయము సిసి దృష్టికి వచ్చిన చర్యలు తీసుకున్న దాఖలాలు లేవని సభ్యులు ఆరోపిస్తున్నారు. సాయిబాబా క్లస్టర్ లో సిసి గా చేస్తున్న మండల కేంద్రానికి చెందిన ఉద్యోగి గత తొమ్మిది సంవత్సరాలుగా హసన్‌పర్తి మండలంలో క్లస్టర్ సీసీగా పనిచేస్తూ ఉండడం గమనాభం. ఇన్ని సంవత్సరాలుగా ఇక్కడే పని చేయడం తన క్లస్టర్ లోని వివోఏలతో మంచి సత్సంబంధాలు ఏర్పరచుకొని వివోఏ లు ఇచ్చే కమిషన్ తో మహిళా సంఘాలలోని వివిధ సమస్యలపై కఠినమైన నిర్ణయాలు తీసుకోవడంలో విఫలమవుతున్నట్లు తెలిపారు. ఇన్ని సంవత్సరాలు ఇక్కడే పని చేస్తున్న సిసి ని ఇక్కడి నుండి మార్చాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఐకెపి సెర్ప్ ఏపిఎం ప్రభాకర్ ను వివరణ కోరగా గ్రామాలలోని మహిళా సంఘాలలో వివోఏలుగా పనిచేస్తున్న వారు మహిళా సంఘాల సభ్యులకు వివిధ శ్రీనిధి, బ్యాంకుల ద్వారా ద్వారా ఇప్పిస్తున్న లోన్ డబ్బులకు ఎవరైనా సభ్యుల వద్ద డబ్బులు కమిషన్ రూపంలో తీసుకున్నట్లయితే వారిపై తగిన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. వివో ఏ లకు ప్రభుత్వం నెలనెలా గౌరవ భృతి ఇస్తుందని తెలిపారు. అలాంటప్పుడు వివోఏ లు మహిళ సంఘాలలో గౌరవంగా పనిచేయాలని అన్నారు. గ్రామాలలో బకాయి పడ్డ స్త్రీ నిధి లోను డబ్బులు సంబంధిత క్లస్టర్ సిసి తో కలిసి వివోఏ ఇద్దరు సభ్యురాలు వద్దకు వెళ్లి డబ్బులు వసూలు చేయాలని తెలిపారు. బకాయి పడ్డ సభ్యుల డబ్బుల గురించి గ్రూపు లీడర్లను ఇబ్బంది పెట్టవద్దని బకాయి డబ్బులు వసూలు చేసే బాధ్యత సిసి, వివోఏ లేదని తెలిపారు.

# పరకాల నియోజకవర్గ ప్రజలే నాకు సర్వస్వం

**-ప్రజలే నా కుటుంబసభ్యులు..**
**-నా చివరి శ్వాస వరకు ప్రజలకు సేవ చేస్తా...**
**-నా జీవితం ప్రజలకే అకింతమిస్తున్నా..**
**-కొడుకుగా బిడ్డలా భావించి నన్ను ఆశీర్వదించండి. ..**
**-పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కాళీ ప్రసాదరావు**



**పరకాల, నవంబర్ 10, మనం న్యూస్ :** పరకాల ప్రజలే నాకు సర్వస్వం... ప్రజలే నా కుటుంబ సభ్యులని పరకాల బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల కాళీ ప్రసాదరావు అన్నారు. శుక్రవారం డాక్టర్ పగడాల కాళీ ప్రసాద్ రావు పరకాల పట్టణం రిటర్నింగ్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేయడం జరిగింది. అనంతరం పదివేల మంది బిజెపి నాయకులు, కార్యకర్తలతో ర్యాలీగా వెళ్లి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అంబేద్కర్ కూడలి నుండి పరకాల బస్టాండ్ వరకు అదే ఉత్సవంతో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్లో కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డాక్టర్ కాళీ ప్రసాద్ రావు మాట్లాడుతూ పరకాల నియోజకవర్గంలో ఇద్దరు బడా కాంట్రాక్టర్లతో పోటీపడుతున్న బహుజన బిడ్డగా మీ ముందుకు వస్తున్నానని వారికి డబ్బులే బలమైతే మీ ఆశీస్సులు నాకు బలమని అన్నారు. పరకాల ప్రజలే నాకు సర్వస్వమని ప్రజలకు సేవ చేసే లక్ష్యమే తన జీవిత గమ్యమని అన్నారు. పరకాల బిడ్డగా మీరందరు ఆశీర్వదిస్తే నేను అసెంబ్లీకి వెళ్తానని అన్నారు. నేను ఎమ్మెల్యేగా గెలవడంతో పరకాలలో అభివృద్ధి అంటే ఏంటో చూపెడతానని బిజెపి పార్టీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సమావేశంలో రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఉషా దయాకర్ రావు




**పాలకుర్తి, నవంబర్ 10, మనం న్యూస్ :** మండల కేంద్రంలోని చెన్నూర్ గ్రామంలో మూల యాదయ్య, కారుపోతుల అంజయ్య అత్త మాదాసు లచ్చమ్మ (70) అనారోగ్యం తో మృతి చెందగా తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి వారి కుటుంబ సభ్యులను ఓదార్చిన ధైర్యం చెప్పారు. వారితో పాటు కొడకండ్ల మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రబెల్లి రాఘవ రావు, సహాకార సొసైటీ బ్యాంకు వైస్ చైర్మన్ కారుపోతుల వేణు, బిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, చెన్నూరు గ్రామ సర్పంచ్ పుస్కూరి పార్వతీ రాజేశ్వరరావు, చెన్నూరు గ్రామ ఎంపిటీసి పుస్కూరి కళింగ రావు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఎండి నాజర్, చెన్నూరు గ్రామ రైతు కోఆర్డినేటర్ కారుపోతుల వెంకటయ్య, గ్రామ ఉప సర్పంచ్ ఆకారపు ఉపేంద్, గ్రామ వార్డు సభ్యులు మూల మహేష్, గ్రామ వార్డు సభ్యులు మ్నెలుగూరి రవి, గ్రామ వార్డు సభ్యులు గుండేటి వెంకటేశ్వర్ రావు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీలో భారీగా చేరికలు



**హసన్‌పర్తి, నవంబర్ 10, మనం న్యూస్ :** కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం 65వ డివిజన్ దేవన్నపేటకు చెందిన బిఆర్ఎస్ పార్టీకి చెందిన నాయకులు, యువకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున 65వ డివిజన్ అధ్యక్షులు ఐల రామ్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీపతి మల్లేశం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి వర్ధన్నపేట నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజ్ సమక్షంలో 50 మంది సీనియర్ నాయకులు కార్యకర్తలు చేరారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కేఆర్ నాగరాజు వీరికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మనందరం కలిసికట్టుగా పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో హసన్ పర్తి మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి మహేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తంగళ్ళపల్లి తిరుపతి, సీనియర్ నాయకులు డాక్టర్ రామకృష్ణ, టిటిసి వైస్ ప్రెసిడెంట్ బందెల భద్రయ్య, డాక్టర్ శ్రావణి, 65వ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు, పోలేపాక అశోక్, యువకులు ప్రేమ్, పవన్, విష్ణు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వస్త్ర పుష్పాలంకరణ వేడుకల్లో పాల్గొన్న ఉష దయాకర్ రావు



**పాలకుర్తి, నవంబర్ 10, మనం న్యూస్ :** మండల లోని అయ్యగారుపల్లి గ్రామంలో అనుమల నాగరాణి - మహేందర్ వారి కుమార్తెల హర్షిని, అక్షర ల నూతన వస్త్ర ఫల పుష్పాలంకరణ వేడుకలో తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ శాఖ మంత్రి నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎర్రబెల్లి దయాకర్ రావు సతీమణి ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు శుక్రవారం పాల్గొని ఆశీర్వదించారు. వారితో పాలకుర్తి మండల ఎంపీపీ నల్లా నాగి రెడ్డి, గ్రామ ఇంచార్జ్ జంపాల అంజయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు నల్ల రమేష్, పొన్నాల సోమేశ్వర్, గ్రామ సర్పంచ్ ముస్కు రజిత కరుణాకర్, మందపురి శ్రీను, అనుముల సోమన్న సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దయన్న గెలుపునకు ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



**దేవరుప్పుల, నవంబర్ 10, మనం న్యూస్ :** దేవరుప్పుల మండలంలోని అప్పిరెడ్డిపల్లిలో దయన్న భారీ మెజార్టీతో గెలవాలని శుక్రవారం అంజన్న స్వామికి పోచమ్మ తల్లికి ప్రత్యేక పూజలు చేయడం జరిగినది గడపగడపన మన భారత రాష్ట్ర సమితి తెలంగాణ జాతిపితామహుడు మన ముఖ్యమంత్రి చేసిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి వివరించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దయన్న గెలుపు కేసీఆర్ గెలుపు బిఆర్ఎస్ మూడవసారి కెసిఆర్ గెలుపు సాధ్యం అవుతుందని తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్, బిజెపి పార్టీలను బొంద పెట్టాలి

## - బారాస డివిజన్ నాయకుడు బొట్ల పవన్



**నల్లబెల్లి, సెప్టెంబర్ 10, మనం న్యూస్ :** 75 సంవత్సరాల స్వాతంత్ర భారతంలో 44 సంవత్సరాలు తెలంగాణ ప్రాంతాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ దళిత బహుజన గిరిజనుల బిడ్డలకు చేసినది ఏమీ లేదని తెలంగాణ ఉద్యమకారుడు బారాస డివిజన్ నాయకుడు బొట్ల పవన్ అన్నారు. నల్లబెల్లి మండలంలోని ముచ్చింపుల గ్రామంలో మండల ఎస్సీ సెల్ బాధ్యులు బట్టు సాంబయ్య ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రాంతంలో ఉన్న దళిత గిరిజన బిడ్డలకు అప్పుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ప్రభుత్వాలు 44 సంవత్సరాలు పాలించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థికపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని దళిత గిరిజన బిడ్డలను కుల వివక్షతలతో అనిచివేసి రాజకీయ భవిష్యత్తు లేకుండా , అన్నమో రామచంద్రా అనే రీతిలో అనగదొక్కిందని అందుకే కాలం చెల్లిన కాంగ్రెస్ పార్టీకి దళితులంతా ఏకమై ఆ పార్టీని రాబోయే అసెంబ్లీ ఎన్నికలలో ఓటు అనే ఆయుధంతో బొంద పెట్టాలని బోట్ల పవన్ పిలుపునిచ్చారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు దళితుల కుటుంబ జీవన పరిమాణాలు పెంచడం కొరకు వారిలో ఆర్థిక ఆత్మస్థైర్యాన్ని నింపి అనేక రంగాలలో రాణించుటకు దళిత బంధు అనే పథకాన్ని తీసుకువస్తే ఆ పథకాన్ని అంతం చేయాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి 6 గ్యారంటీల పథకాన్ని తీసుకొచ్చాడని, ఇది ప్రతి దళిత గిరిజన బిడ్డలు ఆలోచించాలని, గిరిజన బిడ్డలకు సైతం కాంగ్రెస్ బిజెపి ఇవ్వలేని పోడు పట్టాలను బిఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిందని ఇటువంటి ప్రభుత్వాన్ని మళ్లీ తీసుకు వచ్చుటకు నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి ని, కేసిఆర్ ప్రభుత్వాన్ని ప్రతి ఓటరు నిండు మనసుతో దీవించాలని బిఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పడితే కేసిఆర్ నాయకత్వంలో దళిత బహుజన ఉపకులాలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఈ ప్రాంత బిడ్డ అయినా ఎమ్మెల్యే అభ్యర్థి పెద్ది సుదర్శన్ రెడ్డి నర్సంపేట ప్రాంతాన్ని దశ దిశల అభివృద్ధి బాట పట్టించి తనకు చెరగని ముద్ర వేసుకున్నాడని అలాంటి నాయకున్ని తమ గుండెల్లో పెట్టుకొని కాపాడుకోవాల్సిన అవసరం నర్సంపేట ప్రాంత ప్రజలమైన మనపైనే ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు బారాస నాయకులు ఆకుల సాంబరావు, ఎస్సీ సెల్ మండల కమిటీ నాయకులు పరికి నవీన్, బొట్ల శ్రీనివాస్, జన్ను సాగర్, బొమ్మ కంటి అనిల్, కొయ్యడ కుమారస్వామి, బోట్ల ఎల్లయ్య, ఇనుగాల రవి లతోపాటు ముచ్చింపుల గ్రామ సర్పంచ్, ముచ్చింపుల బిఆర్ఎస్ ఎస్సీ కాలనీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 49వ డివిజన్‌లో ప్రచారం చేసిన నాయిని రాజేందర్ రెడ్డి

**హనుమకొండ టౌన్, నవంబర్ 10, మనం న్యూస్ :** వరంగల్ పశ్చిమ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాయిని రాజేందర్ రెడ్డి ప్రజా దీవెన పాదయాత్రలో భాగంగా శుక్రవారం జిడబ్ల్యూఎంసీ 49 వ డివిజన్ లో ఫారెస్ట్



ఆఫీస్ జంక్షన్ వద్ద ప్రజాదీవెన యాత్ర ప్రారంభమై రెవెన్యూ కాలనీ, ప్రగతి నగర్, నాగేంద్ర నగర్, బాంబే క్వాటర్స్, ప్రకాష్ రెడ్డి పేట, మైసూర్ బేకరీ నుండి సాగి జులైవాడ వద్ద ముగిసింది.

# ఓరుగల్లు తూర్పు కాలనీలన్నీ నరేందర్ గెలుపునకై కదం తొక్కినై

**- విజయోత్సవ ర్యాలీ లా కనిపించిపిన నామినేషన్ ర్యాలీ**
**- నరేందరన్న ఆకాశమంత అభిమానం నగరాన్ని చుట్టేసింది**
**- మంచి చేశాడు మళ్లీ వస్తాడంటున్న తూర్పు ప్రజలు**
**జనులందరి ఆశీర్వాదం మెండుగా...నేను ఉంటా మీకు ఎల్లప్పుడూ అండగా...**



**వరంగల్, నవంబర్ 10, మనం న్యూస్ :** వరంగల్ తూర్పు నియోజకవర్గాన దిక్కులన్నీ పెక్కటిల్లేలా, కాలనీలన్ని గులాబీ జెండా నీడన అడుగులోఅడుగేస్తూ గులాబీ దండు కదిలింది శివనగర్ లోని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ నివాసం నుండి ప్రారంభమైన బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నన్నపునేని నరేందర్ నామినేషన్ ర్యాలీ శాసనమండలి డిప్యూటీ చేర్మెన్, బిఆర్ఎస్ వరంగల్ తూర్పు ఇంచార్జ్ బండా ప్రకాష్ తో కలిసి పోస్టాఫీస్, చౌరస్తా, జేపిన్ రోడ్, మండిబజార్, పోచంమైదాన్, గోపాలస్వామి గుడి, ఎంజిఎం సర్కిల్ మీదుగా అశేష జనవాహిని అభిమాన నాయకుడు కోసం ఆకాశమంత ప్రేమ చూపిస్తూ గులాబీ దండు కదన రంగంలో ముందుకు సాగింది. ఇది నామినేషన్ ర్యాలీనా లేక విజయోత్సవ సభ అనే తీరుగా ఎమ్మెల్యే నరేందర్ నామినేషన్ ర్యాలీ కొనసాగింది. డబ్బు చప్పుళ్ళు, మహిళల కోలాటాలు, కళాకారుల ఆట పాటతో కార్యకర్తల కేరింతల నడుమ ఓరుగల్లు పురవీధులు జయహెూ నరేందర్ నినాదాలతో దద్దరిల్లింది. ఎంజిఎం సెంటర్ భారీ గజమాలతో శాసనమండలి డిప్యూటీ చేర్మెన్, ఎమ్మెల్యే నరేందర్ కు పెద్ద ఎత్తున స్వాగతం పలికి భారీ గజమాలతో అభిమానులు సత్కరించారు. ఈ సందర్భంగా శాసనమండలి డిప్యూటీ చేర్మెన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, మేయర్ గుండు సుధారాణి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిమ్ మసూద్, చేర్మెన్ బొల్లం సంపత్ యాదవ్, కార్పొరేటర్లు సోమిశెట్టి ప్రవీణ్, బైరబోయిన ఉమా దామోదర్ యాదవ్, భోగి సువర్ణ సురేష్, పోశాల పద్మ స్వామి గౌడ్ తో కలిసి ఎమ్మెల్యే నామినేషన్ సమర్పించారునామినేషన్ అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ...ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వన వరంగల్ తూర్పు ప్రజల ఆశీర్వాదంతో గత ఐదేండ్లలో ఎంతో అభివృద్ధి చేసాను నేను చేసిన అభివృద్ధి మీ కళ్ళముందు ఉంది తూర్పు ప్రజలే నా కుటుంబ సభ్యులుగా నేను లోకల్ అండర్ బ్రిడ్జి దగ్గరే నా ఇల్లుంది అందరికి అందుబాటులో ఉన్న నన్ను గెలిపించండి అండగా ఉంటా, ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ మార్గనిర్దేశంలో ఈ నియోజకవర్గాన్ని మరింత ముందుకు తీసుకొని వెళ్తా మరోమారు ఓరుగల్లు తూర్పు ప్రజల దివేనలతో బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మీ ముందుకు వస్తున్న ఆదరించండి కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించం డన్నారు. డిప్యూటీ మేయర్, కార్పొరే టర్లు, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ అధ్య క్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వరంగల్ తూర్పు యావత్తు నరేందర్ బలగం ఎమ్మెల్యే నరేందర్ గెలుపుకై కదిలాయి.

## నడవలేని వారికి సహాయం

**వరంగల్ కల్చరల్, అక్టోబర్ 10, మనం న్యూస్ :** నగరంలోని ప్రసిద్ధిగాంచిన భద్రకాళి దేవాలయంలో నడవలేని వృద్ధులకు, దివ్యాంగులకు కొమురవెల్లి శ్రీలత శివకుమార్ దంపతులు ఆలయ ఈఓ శేషు భారతి కి రెండు వీల్ చైర్ ను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ వేసిన సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ అభ్యర్థి మామిండ్ల రమేష్ రాజా



**పాలకుర్తి, నవంబర్ 10, మనం న్యూస్ :** సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ పాలకుర్తి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజా శుక్రవారం నామినేషన్ వేశారు. పాలకుర్తి తాసిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి రోహిత్ సింగ్ కు పార్టీ మండల కార్యదర్శి జీడి సోమయ్య, సామాజిక కార్యకర్త గుమ్మడి రాజుల సాంబయ్యతో కలిసి నామినేషన్ పత్రాలను అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పాలకుర్తి సమగ్రాభివృద్ధి కోసం సామాజిక న్యాయం కోసం తనను గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. 70 ఏళ్ల ఏలుబడిలో పాలకుర్తి ప్రజానీకం ఆధిపత్య శక్తుల చేతిలో నలిగిపోయారని అన్నారు. అణగారిన ప్రజలు దోపిడికి గురయ్యారని, సామాజికంగా ఆర్థికంగా రాజకీయంగా అన్ని రంగాల్లో అభివృద్ధికి నోచుకోలేదన్నారు. ఎంతో ఘన చరిత్ర కలిగిన పాలకుర్తిని పాలకులు నిర్లక్ష్యం చేశారని, అనేక సమస్యలు పరిష్కారానికి నోచుకోక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. గత 25 ఏళ్లుగా వామపక్ష ఉద్యమంలో కొనసాగుతున్నానని, ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు పాలకులను నిలదీస్తూ ప్రశ్నిస్తూ ఉద్యమాలు చేశామని తెలిపారు. పాలకుల నిర్బంధాలను ఎదుర్కొంటూ ప్రజా సమస్యలపై కదిలి పని చేసినట్లు గుర్తు చేశారు. ప్రజల కోసం అనునిత్యం పోరాడుతున్న సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ ను గెలిపించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రశ్నించే గొంతుకలను అసెంబ్లీకి పంపిస్తే ప్రజలకు న్యాయం జరుగుతుందని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడతారని, నీతినిజాయితీతో ప్రజలకు సేవ చేస్తారని తెలిపారు. దోపిడి పార్టీలైన బిజెపి, బిఆర్ఎస్ పార్టీలను రాజకీయంగా సమాధి చేయాలని పిలుపునిచ్చారు.

## ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో కిసాన్ మేళా

### -పత్తి రైతులకు అవగాహన సదస్సు



**రఘునాథపల్లి, నవంబరు 10, మనం న్యూస్ :** ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం. ఏరువాక కేంద్రం యాదాద్రి భువనగిరి వారి ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని నడిగొండ గ్రామములో కిసాన్ మేళా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సహాయ విస్తరణ సంచాలకులు డాక్టర్ స్వర్ణలతాదేవి,సహా వ్యవసాయ సంచాలకులు డాక్టర్ మల్లారెడ్డి లు పాల్గోని మాట్లాడుతూ.... అధిక సాంద్రత పద్ధతిలో పత్తి సాగు విధానం గురించి రైతులకు అవగాహన కల్పించారు. సాధారణ సాగుకు మొక్కల మధ్య, వరసల మధ్య దూరం తగ్గించి ఎకరాకు ఎక్కువ మొక్కలు వచ్చే విధంగా విత్తుకోవడం వల్ల సాధారణ సాగు కన్నా అధిక సాంద్రత పద్ధతిలో ఎక్కువ దిగుబడి పెంచుకొని రైతులు ఆర్థికంగా ఎదుగుతారని అన్నారు. పత్తిలో గులాబి రంగు కాయతొలుచూ పురుగు నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. ప్రధాన శాస్త్రవేత్త దామోదర్ రాజు, డాక్టర్ వీరన్న,ఏరువాక కేంద్రం సమన్వయ అధికారి డాక్టర్ అనిల్ కుమార్, సీనియర్ శాస్త్రవేత్తడాక్టర్ మల్లయ్య,డాక్టర్ సునీత, జిల్లా ఉద్యానవన అధికారి లత, జిల్లా మత్స్యశాఖ అధికారి డాక్టర్ నాగులు,సహాయ వ్యవసాయ సంచాలకులు పరశురాములు,జిల్లా ఆయిల్ ఫామ్ కార్పొరేషన్ మేనేజర్ ప్రవీణ్ రెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారి వినోద్ కుమార్, మండల వ్యవసాయ అధికారి ఖాకీ శ్రీనివాస్ రెడ్డి, గ్రామ అభ్యుదయ రైతులు మాల రాజు, ఎల్లపాటి రామ్ రెడ్డి, మాసంపల్లి శాంతాజి, రైతు లక్ష్మి గ్రామస్తులు పాల్గొన్నారు.

## పోలీస్ అబ్జర్వర్ తోగో కర్గా ను మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ సిక్తా పట్నాయక్



**హనుమకొండ, నవంబర్ 10, మనం న్యూస్ :** హనుమకొండ జిల్లా లో జరుగు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కలెక్టర్ ఛాంబర్ లో పోలీస్ అబ్జర్వర్ తోగో కర్గా ను జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ సిక్తా పట్నాయక్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే ను అందించారు.

## రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రవాహంలా తరలివచ్చిన జనం

### -తన గెలుపు ఖాయం అన్న రేవూరి ప్రకాశ్ రెడ్డి



నడికూడ, నవంబర్ 10, మనం న్యూస్ : పరకాల నియోజకవర్గం నర్సక్కపల్లి, రాయపర్తి, నడికుడ మండలంలో నిర్వహించిన పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి రేవూరి ప్రకాశ్ రెడ్డి ఎన్నికల ప్రచారానికి ప్రజలు ప్రవాహంలా తరలివచ్చారు. ఈ సందర్భంగా రేవూరి ప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఊరు వాడ ఏకమై తనకు మద్దతు పలుకుతున్న తీరు చూసి ఈసారి తన విజయం ఖాయం అని అన్నారు. కాంగ్రెస్ ఆరు గ్యారెంటీలను ప్రచారం చేస్తూ ముందుకు సాగుతున్న తనకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, తనకు లభిస్తున్న మద్దతుకు ప్రత్యర్థుల గుండెల్లో దడ మొదలైందని, కాంగ్రెస్ రాజ్యం వస్తుంది పేదల కష్టాలు తొలగిస్తుందని రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో ప్రచారంలో పాల్గొన్న టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి



**శ్రీనగర్ కాలనీ, నవంబర్ 10, మనం న్యూస్ :** కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ పార్టీ ప్రచారంలో భాగంగా టిపిసిసి ప్రచార కమిటీ జాయింట్ కన్వీనర్ మరికంటి భవానీ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీ పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు విశ్వసిస్తున్నారని, బిఆర్ఎస్ ను ఇక నమ్మే పరిస్థితి లో ప్రజలు లేరని అన్నారు. ఈసారి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని, బిఆర్ఎస్ చేసిన అక్రమాలను ఎండగట్టి ప్రజలకు కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని తెలిపారు.

# ముగిసిన నామినేషన్ల ఘట్టం

### -స్టేషన్ ఘన్పూర్ లో శుక్రవారం నామినేషన్లు 25

### -మొత్తంగా 44

**స్టేషన్ఘన్పూర్, నవంబర్ 10, మనం న్యూస్ :** నవంబర్ 30న జరిగే శాసనసభ ఎన్నికలకు గాను ఈరోజు తోటి నామినేషన్ల గడువు ముగిసింది స్టేషన్ఘన్పూర్ లో శుక్రవారం 25 నామినేషన్లు వేశారు నామినేషన్ల ప్రక్రియ మొదల నుండి శుక్రవారం వరకు మొత్తంగా 44 నామినేషన్లు వివిధ పార్టీలు, ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ధర్మసాగర్ మండలం జానకిపురం గ్రామానికి చెందిన సర్పంచ్ నవ్య




నామినేషన్ పత్రాలను ఆర్డీఓ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి అందజేశారు. రఘునాథపల్లి మండలం చెందిన చింత స్వామి నామినేషన్ పత్రాలను స్థానిక ఆర్డిఓ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. బహుజన సమాజ్ పార్టీకి చెందిన వెంకటస్వామిస్టేషన్ ఘన్పూర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మూర్తికి నామినేషన్ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎస్కే రాజు, చింత స్వామి. రమేష్, వెంకటస్వామి, సర్పంచ్ నవ్య లో మాట్లాడుతూ రానున్న ఎన్నికలలో ప్రజల వద్దకు వెళ్లి ప్రభుత్వ విధానాలను ప్రజలకు వివరిస్తామని ఈరోజు జరుగుతున్న అవినీతి అక్రమాలు నిరుద్యోగం అనేక రకాల సమస్యలు ఉన్నాయని ఈ సమస్యల పైన ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఒక మంచి అవకాశం ఓటు ద్వారానే ప్రభుత్వాలను మార్చవచ్చునని అదేవిధంగా అభ్యర్థులను మార్చవచ్చునని వారు తెలిపారు.

# కాంగ్రెస్‌లో యువకుల చేరిక

### -కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన నడిగోటి రాము

**మొగుళ్ళపల్లి, నవంబర్ 10, మనం న్యూస్ :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రానికి చెందిన వనం రాకేష్, వీణవంక సునీల్ ల నేతృత్వంలో 20 మంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి నడిగోటి రాము, టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్ లు వారికి



కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడారు. దేశంలో, రాష్ట్రంలో అరాచక పాలనను కొనసాగిస్తున్న బిజెపి, బీఆర్ఎస్ ప్రభుత్వాలను గద్దె దింపేందుకు ప్రతి పౌరుడు కంకణ బద్ధుడు కావాలని పిలుపునిచ్చారు. యువతను నిర్వీర్యం చేసే కుట్రలకు పూనుకుంటున్న ఈ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను బంగాళా ఖాతంలో కలిపేంత వరకు నిద్రపోవద్దని యువతను కోరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో వనం రాకేష్, మంగళపల్లి ప్రశాంత్, వనం రంజిత్ తదితరులున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల గౌరవ అధ్యక్షులు పడిదల ప్రకాష్ రావు, నాయకులు కొత్తూరి రవీందర్ రెడ్డి, ఎండి రఫీ, నీరటి మహేందర్, బండారి బిక్షపతి, గుండారపు తిరుపతి, పొలంపల్లి శంకర్, దేవునూరి నరేష్, దేవునూరి మధు, ఎల్దండి ప్రకాశం, మణికర్ పాల్గొన్నారు.

# జాగృతి కళాశాల విద్యార్థులు బేస్ బాల్ లో రాష్ట్రస్థాయికి ఎంపిక

**హసన్‌పర్తి, నవంబర్ 10, మనం న్యూస్ :** రాష్ట్రస్థాయిలో 36వ సీనియర్ మహిళ బేస్ బాల్ కు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 55వ డివిజన్ భీమారంలోని జాగృతి మహిళా డిగ్రీ కళాశాల కు చెందిన ముగ్గురు విద్యార్థులు ఎంపికైనట్లు జాగృతి మహిళా డిగ్రీ కళాశాల యజమాన్యం తెలిపారు. శుక్రవారం కళాశాలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులైన విద్యార్థులను కళాశాల యజమాన్యం అభినందించారు .ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 36వ సీనియర్ మహిళ బేస్ బాల్ అసోసియేషన్ మెదక్ జిల్లా మనోహరాబాద్ లో నిర్వహించిన సీనియర్ బేస్ బాల్ మహిళా జిల్లా స్థాయి పోటీలలో తమ కళాశాల నుండి ముగ్గురు విద్యార్థులు ఎంపిక కావడం జరిగిందని వారు తెలిపారు. జాటోత్ కల్పన, ధారావత్ శైలజ , గుగులోతు శ్రావణి లు రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు వారు తెలిపారు . ఈ సందర్భంగా విద్యార్థులను కళాశాల యాజమాన్యం



అభినందించారు. ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ కళాశాలలో చదివే విద్యార్థుల యొక్క అభిరుచులకు అనుగుణంగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నామని తెలిపారు .కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ ఎల్ది మహేందర్, డైరెక్టర్లు ఎల్దీ రవీందర్, డి శ్రీనివాస్ రెడ్డి, ఏ సునీల్, కళాశాల ప్రిన్సిపల్ యల్ ఉమాపతి, ఫిజికల్ డైరెక్టర్ శ్రీ ధర్ల కుమారస్వామి తదితరులు రాష్ట్రస్థాయికి ఎంపికైన క్రీడాకారులను అభినందించారు.

# ఘనంగా కిట్స్‌లో జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవం










**వరంగల్, నవంబర్ 10, మనం న్యూస్ :** సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ "పిచ్ పర్ఫెక్ట్", పిచ్ యువర్ విజన్, ఇన్‌స్పైర్ యువర్ విజన్ అనే పేరుతో ఈవెంట్‌ను కిట్స్ వరంగల్ క్యాంపస్‌లో ఓపెన్ మైక్ ఈవెంట్ క్రియేటివిటీ స్పార్క్డ్ జరిగింది అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక్ రెడ్డి తెలిపారు. కాకతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ వరంగల్ (కిట్స్‌డబ్ల్యు) సెంటర్ ఫర్ ఇన్నోవేషన్ ఇంక్యుబేషన్ రీసెర్చ్ అండ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ) విభాగపు విద్యార్థులు తమ వినూత్న ప్రారంభ ఆలోచనలను "పిచ్ పర్ఫెక్ట్" అనే ఓపెన్ మైక్ ఈవెంట్‌లో నైపుణ్య, సృజనాత్మకత, ఆవిష్కరణలతో సందడి చేశారు అని ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి తెలిపారు. జాతీయ పారిశ్రామికవేత్తల దినోత్సవం సందర్భంగా కిట్స్‌డబ్ల్యు క్యాంపస్ లోని సిల్వర్ జూబ్లీ సెమినార్ హాల్‌లో ఇట్టి కార్యక్రమాన్ని నిర్వహించారు. కిట్స్ కళాశాల యాజమాన్యం, మాజీ రాజ్య సభ ఎంపి., కిట్స్ వరంగల్ చైర్మన్ కెప్టెన్ వి లక్ష్మీకాంత రావు, కోశాధికారి పి నారాయణ రెడ్డి, అదనపు కార్యదర్శి, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్ పారిశ్రామిక వేత్తల దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించినందుకు హెడ్ ఐ స్క్వేర్ అర్ఈ, డీన్స్, ఫ్యాకల్టీ కో ఆర్డినేటర్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె అశోక రెడ్డి మాట్లాడుతూ ఎంట్రప్రెన్యూర్‌షిప్ మన దేశానికి గుండె చప్పుడు అని ఆయన నొక్కి చెప్పారు. ఈ పిచ్ పర్ఫెక్ట్ కాంపిటీషన్ విద్యార్థి సంఘంలో వ్యవస్థాపక నైపుణ్యాలను పెంపొందిస్తుంది, పాల్గొనేవారు తమ వినూత్న ప్రారంభ ఆలోచనలను మెరుగుపరచడానికి విలువైన సూచనలను అందుకున్నారు, మంచి పారిశ్రామికవేత్తల కోసం పొటెన్షియల్‌ను ఆవిష్కరించడం, సృజనాత్మకతను పెంపొందించడం, దూసుకుపోయే ధైర్యం, మార్పును స్వీకరించడం, నాయకత్వాన్ని రూపొందించడం, పునరుద్ధరణ చేయటం, అకడమిక్ ఫ్రేమ్‌వర్క్‌లో వ్యవస్థాపక సంస్కృతిని పెంపొందించడం అని తెలిపారు.

సెంటర్ ఫర్ ఐ స్క్వేర్ ఆర్ఈ హెడ్, ప్రొఫెసర్ కె రాజా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ విద్యార్థులు సుమారు 15 వినూత్న ఆలోచనలను ప్రదర్శించారు సాంకేతిక ఆవిష్కరణల నుండి సామాజిక కార్యక్రమాల వరకు, ఈ ఈవెంట్ సమాజంపై సానుకూల ప్రభావం చూపడానికి విద్యార్థి యొక్క అభిరుచిని ప్రతిబింబిస్తూ విస్తృత శ్రేణి రంగాలను కలిగి ఉంది, నైపుణ్యం తోపాటు సృజాత్మకతను జోడించి నాణ్యతలను అందించడం అని సగర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమాన్ని రూపేష్ కుమార్, శ్రీమయీ, మోక్షిత్, విష్ణులతో కూడిన స్టూడెంట్స్ అలయన్స్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ లీడర్‌షిప్ (సెయిల్) అంకితభావంతో కూడిన విద్యార్థి సంఘం నిర్వహించింది. దీనికి శ్రావ్య, ప్రజ్ఞ యాంకరింగ్ చేశారు.

ఈ కార్యక్రమంలో వివిధ విభాగాల హెచ్ఓడిలు, డీన్‌లు, సెంటర్ ఫర్ ఐస్క్వేర్ అర్ఈ–హెడ్, ప్రొఫెసర్ కె రాజనరేందర్ రెడ్డి, ఫిజికల్ సైన్సెస్ విభాగాధిపతి, డాక్టర్ డి ప్రభాకరా చారి, ఐఐసి ప్రెసిడెంట్, డా ఎస్ సునీల్ ప్రతాప్ రెడ్డి, అకడమిక్ జ్యూరీ సభ్యులు: ఐఐసి కన్వీనర్, కె. అజిత్, ఇడిఎల్ కన్వీనర్, కె. కిషోర్ కుమార్, ఐడియా ల్యాబ్ టెక్. కన్వీనర్, డాక్టర్ %ఎ%.



రాజు, డాక్టర్ ఎస్ చంద్రమౌళి, డాక్టర్ ఎండి సమీర్, అధ్యాపకులు, 200 లకు పైగా విద్యార్థిని విద్యార్థులు, సిబ్బంది పాల్గొని విజయ వంతం చేశారు.

## అంతులేని అక్రమాలు..!!

# అర్ధరాత్రి తవ్వకాలు..!!

**-గడువు పూర్తయినా.. గోదావరి గర్భంలో ఇసుక తవ్వకాలు..**

**-నిద్రావస్థలో మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు..**

**-గత నెల 26 నే గడువు ముగింపు.. అయినా ఆగని తవ్వకాలు..**



**వెంకటాపురం నుగూరు, నవంబర్ 10, మనం న్యూస్ :** ఏజెన్సీలో ఇసుక అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా పోతోంది. ధనార్జన ధ్యేయంగా కొందరు ఇసుక కాంట్రాక్టర్లు నిబంధనలను తుంగలో తొక్కి గోదావరి గర్భంలో అడ్డగోలు తవ్వకాలు జరిపి నది గోస కు కారకులవుతున్నారు. దీనికి ప్రత్యక్ష ఉదాహరణ మండలంలోని వీరభద్రవరం ఇసుక సొసైటీలో జరుగుతున్న సంఘటనలు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం గోదావరి నుండి ఇసుక సేకరణ జరిపి వేరే ప్రాంతంలో డంపింగ్ చేసి అక్కడినుండి రేసింగ్ కాంట్రాక్టర్ ఇసుక విక్రయాలు జరపాల్సి ఉండగా, ఇక్కడి ఇసుక సొసైటీలో మాత్రం అటువంటి దాఖలాలు ఏమాత్రం కనిపించడం లేదు. ప్రభుత్వ అనుమతులు, పర్యావరణ అనుమతులు అన్ని గోదావరిలో ఇసుక సేకరణకు సంబంధించి గత నెల 26వ తేదీనే ముగిసిపోయినప్పటికీ, నేటికీ అర్ధరాత్రి తర్వాత వీరభద్రవరం గ్రామ సమీపంలోని గోదావరి నదిలో యదేచ్ఛగా యంత్రాల సహాయంతో నేరుగా భారీ టిప్పర్ల ద్వారా ఇసుకను గోదావరి తీరానికి చేరుస్తున్నారు. అడ్డగోలు అక్రమాలు యదేచ్ఛగా విచ్చలవిడిగా సాగుతున్న ఆ వైపుగా సంబంధిత శాఖల అధికారులు కన్నెత్తి చూసిన దాఖలాలు లేవంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇసుక తవ్వకాలను పరిశీలించవలసిన మైనింగ్ అధికారులు, వాటిని పర్యవేక్షించాల్సిన రెవిన్యూ అధికారులు నిద్రావస్థలో ఉండడంతో రేసింగ్ కాంట్రాక్టర్ గిరిజనుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని ఈ అక్రమాలకు పాల్పడుతున్నాడు. ఈ సంఘటనకు సంబంధించి స్థానిక అధికారుల నుండి జిల్లా ఉన్నతాధికారుల వరకు పలు ఫిర్యాదులు వెళ్లిన ఏమాత్రం పట్టించు కునే స్థితిలో వారు లేరంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా కలెక్టర్ గా పదవి బాధ్యతలు చేపట్టిన అధికారిని కనీసం ఇసుక వ్యవహారాలపై ఏమాత్రం దృష్టి సారించ ́డం లేదని విమర్శలకు ఇటువంటి అక్రమాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. గడువు పూర్తయి 17 రోజులు దాటిన గోదావరి నది గర్భంలో



అర్ధరాత్రి సమయాల్లో భారీ యంత్రాలతో గోదావరి నదికి కోత పెడుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారనే విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతం నుండి వీరభద్ర ́వరం ఇసుక సొసైటీలకు సంబంధించిన ర్యాంపు విషయాలపై, అక్రమాల ఉదంతాలపై పత్రికల్లో అనేక కథనాలు వచ్చిన అధికారుల్లో ఏమాత్రం చలనం లేకపోవడం విశేషం. కాంట్రాక్టర్ల మామూళ్లకు కక్కుర్తి పడి కొందరు అధికారులు వ్యవహరిస్తున్న తీరు విస్మయాన్ని కలిగిస్తోంది. పర్యావరణ నిబంధనలను పట్టించుకోని కాంట్రాక్టర్ పై ఎటువంటి చర్యలు తీసుకోకపోగా పర్యావరణ చట్టాలను తుంగలో తొక్కుతున్న కాంట్రాక్టర్ పై అధికార యంత్రాంగం ఉదాసీనంగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తోంది. అందిన కాడికి దోచేసి, వచ్చిన కాడికి గుంజేసుకొని బయట పోదామని కాంట్రాక్టు ధోరణి కారణంగా పర్యావరణ సమతుల్యత దెబ్బ తినడంతో పాటు గిరిజన ఇసుక సొసైటీలకు భారీ ఎత్తున నష్టం జరిగే పరిస్థితులు నెలకొ న్నాయని పలువురు అభిప్రాయపడు తున్నారు. కాంట్రాక్టర్లకు అడుగులకు మాడుగులొత్తుతూ సొసైటీ సభ్యులు వ్యవహరిస్తున్న తీరు పట్ల పలు విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. రేసింగ్ కాంట్రా క్టర్ మాటలను నమ్మి ఇసుక అక్రమాలకు సహకరిస్తున్న సొసైటీ సభ్యులు చివరకు వారే మూలం చెల్లించుకునే పరిస్థితి వస్తుందని పలువురు ఆరోపిస్తున్నారు. గడువు పూర్తయ్యాక తన పని తాను చూసుకొని ఇక్కడ నుంచి ఉదాయించే రేసింగ్ కాంట్రాక్టర్ మాయలో పడ్డ గిరిజన సొసైటీ సభ్యులు వారికి తెలియకుండానే అనేక అవకతవకలకు కారణమవుతున్నారు. బంధాలకు విరుద్ధంగా జరుగుతున్న వీరభద్రవరం ఇసుక ర్యాంపు అక్రమాలపై విజిలెన్స్ విచారణ జరపాలని పర్యావరణ నిబంధనలను తుంగలో తొక్కి తవ్వకాలకు పాల్పడిన రేసింగ్ కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని, దీనికి బాధ్యులైన ఇసుక సొసైటీ సభ్యులపై విచారించాలని కోరుతున్నారు.